తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
27 ఫిబ్రవరి 2026



## హఫీజ్‌పేట్ డివిజన్ సమస్యల పరిష్కారానికి
# బీజేపీ నాయకుడి కృషి

- మారెళ్ల వెంకటేశ్వర్లు పాదయాత్ర.. భూగర్భ డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం పరిశీలన
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు డివిజన్‌ను విస్మరించాయని విమర్శ
- బీజేపీ హయాంలోనే తెలంగాణకు నిజమైన అభివృద్ధి
- గంగారం బస్తీ దవాఖానలో సదుపాయాలు తక్కువేనని గుర్తించారు
- పార్టీ కార్యకర్తలందరూ ముందుకు రావాలని పిలుపు

**శేరిలింగంపల్లి, మార్చి 01 (జనం సాక్షి):** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని డివిజన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, గంగారంలో స్థానిక సమస్యలు, భూగర్భ డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. గంగారాం బస్తీ దవాఖానలోని మౌలిక సదుపాయాలను పరిశీలించి, అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కొరత ఉన్నదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్‌ను పూర్తిగా విస్మరించి రాబడి మీదనే ప్రత్యేక దృష్టి సారించాయని విమర్శించారు. బీజేపీ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని, పార్టీ అధికారం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, మోహన్ ముదిరాజ్, డివిజన్ కార్యదర్శి రాజు యాదవ్, హఫీజ్‌పేట్ డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, నాయకులు పవన్ కుమార్, రామకృష్ణ, మునిస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## 48 గంటలు దాటుతున్న నేటికీ
# నిందితులను అరెస్ట్ చెయ్యలేదు

- ఎస్సీ ఎస్టీ, బీసీ జెఎసి చైర్మన్ విశారదన్ మహరాజ్
- ప్రజా పాలనలో మానవీయత లోపించింది
- గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ జివి సూర్య కిరణ్



## పాలకులు మరిచారా లేక అధికారుల నిర్లక్ష్యమా?

- ఇండ్ల మధ్యన పారుతున్న మురుగు నీరు.
- మురుగు నీటి దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు.



## లిస్టులో పేరున్నదని సంతృప్తి తప్ప
# పేదల సొంతింటి కల నెరవేరలేదు

- అద్దె ఇళ్లలో నివాసం ఉండే పేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి
- సిపిఐ (ఎం) సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం దశరథ్

# పట్నం రాజేందర్ రెడ్డి 38 వర్ధంతి

**షాబాద్, మార్చి 01(జనం సాక్షి):** దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి 38వ వర్ధంతి సందర్భంగా షాబాద్ పిఆర్ఆర్ఎం కళాశాలలో, గొల్లూరు గూడ స్వగ్రామంలో, ముదేశీ గూడా చౌరస్తాలో, షాబాద్ పిఆర్ఆర్ఎం స్టేడియంలో గల ఆయన విగ్రహాలకు ప్రభుత్వ చీఫ్ వీపు పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాజేందర్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతకు పాటుపడేవాడని వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... షాబాద్ కు రోడ్లు, కరెంటు లాంటి వసతుల కల్పనకు రాజేందర్ రెడ్డి కృషి ఎంతో గొప్పదని అన్నారు. పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ... మా నాన్నగారు చూపిన బాటలో నేను నడుస్తానని తెలుపుతూ ప్రతి నిత్యం ప్రజా సంక్షేమ కోసం పాటుపడతానని అన్నారు. అనంతరం గత వారం రోజులపాటు నిర్వహించిన పట్నం రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో 8 జట్లు తెలపడగా ఫైనల్లో విజేతగా నిలిచిన షాబాద్ జట్టుకు 2 లక్షల రూపాయల నగదు బహుమతి, రెండవ స్థానంలో నిలిచిన చేవెళ్ల జట్టుకు లక్ష రూపాయల నగదు



బహుమతి ట్రోఫీలను అందించారు. వాలీబాల్ లో 14 జట్లు తెలపడగా మొదటి బహుమతిగా మొయినాబాద్ జట్టు కు 50,000 నగదు బహుమతి, రెండవ బహుమతి సాధించిన షాబాద్ పిఆర్ఆర్ఎం జట్టుకు 25 వేల నగదు బహుమతి ట్రోఫీలను, ప్రభుత్వ చీఫ్ వి పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజేందర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ముందుండే నాయకుడు

- సొంత నిధులతో వాగు మరమ్మతులు
- కొమరబండ మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్
- సేవాభావానికి నిదర్శనం

**షాబాద్, మార్చి 01 (జనంసాక్షి):** గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలిసిన వెంటనే స్పందించడం కొమరబండ మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ వ్యక్తిత్వం. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామ వాగు దెబ్బతిని ప్రజా రవాణా నిలిచిపోవడంతో ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చితన సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టారు.

**రైతుల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు...**

వాగు వర్షాలకు దెబ్బతినడంతో రైతులు తమ పొలాలకు వెళ్లడంలో పంటలను మార్కట్‌కు తరలించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏశాల చంద్రశేఖర్ తెలిపారు. రైతుల ఆర్థిక నష్టాన్ని గుర్తించి ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించడం ఆయన ప్రజా నిబద్ధతకు నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

**శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి జాతర భక్తులకు సౌకర్యంగా...**

రాబోయే ఉగాది పండుగ సందర్భంగా గ్రామంలోని శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయ ఉత్సవాలు (జాతర) జరగనున్న నేపథ్యంలో వేలాది భక్తులు తరలి రానున్నారని, రహదారి సౌకర్యం లేకుంటే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భావించి ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**గ్రామాభివృద్ధే లక్ష్యం...**

చేపట్టిన మరమ్మత్తులతో ప్రస్తుతం రవాణా సాఫీగా సాగుతోందని, ప్రజలకు పెద్ద ఊరట లభించిందని తెలిపారు. ప్రజల కష్టాలను తమవిగా భావించి ముందుకు వచ్చి సేవచేసిన ఏశాల చంద్రశేఖర్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.



ఈ కార్యక్రమంలో బొబ్బిలిగామ , కొమరబండ ఉమ్మడి మాజీ సర్పంచ్ ఆవంచ దేవేందర్ రెడ్డి, నాయకులు కుమ్మరి జంగయ్య, గంధం రామచంద్రయ్య పాల్గొన్నారు.

## భరత్ భూషణ్ ... లేని లోటు తీరనిది

- భరత్ భూషణ్ తో అనుబంధం ఆనాటిది
- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు మార్చి 1(జనంసాక్షి)** కీర్తిశేషులు సీనియర్ నాయకులు భరత్ భూషణ్ లేని లోటు తీరనిదని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.కీర్తిశేషులు బిర్కట్ భరత్ భూషణ్ మొదటి వర్ధంతి సందర్భంగా ఆదివారం తాండూరు పట్టణం గాంధీనగర్ లోని బిర్కట్ రఘు నివాసానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వెళ్లి భరత్ భూషణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకులు భరత్ భూషణ్ తో సంబంధం ఆనాటిదని తెలిపారు. ప్రతి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే మహొన్నత వ్యక్తి భరత్ భూషణ్ అని కొనియాడారు. ఆయన లేని లోటు ఎన్నటికి తీరనిదని వెల్లడించారు. భరత్ భూషణ్‌తో జ్ఞాపకాలు చెరగనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, అబ్దుల్ ఖవి,బీదర్ రాజశేఖర్, భగవాన్, శివానంద్ మడపతి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**ఉప్పల్ మార్చి 01 (జనంసాక్షి):** చిలుక నగర్ ఏరియాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మేడ్చల్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా నిడ్రైవ్ అలైవ్ అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి, వాహనదారులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, వేగ పరిమితులు పాటించాలని పోలీసులు సూచించారు. రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించగలమన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అవగాహన ర్యాలీకి మంచి స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## బీవిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయుత

### బీవిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడుగా డాక్టర్ సంపత్ కుమార్ పేద ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆదివారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు ఎన్టీఆర్ కాలనీకి చెందిన కోడ్లి శరణప్ప అకాల మరణం చెందారు. విషయాని ఎన్టీఆర్ కాలనీకి చెందిన యువ నాయకుడు వడ్డే విశ్వనాథ్ డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకు వచ్చారు.దీంతో వెంటనే స్పందించారం.మృతుడి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంతక్రియలకు బీవీజీ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనాయకులు శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వంద శాతం లక్ష్యంగా ఆస్తిపన్ను వసూలు చేయాలి

### పాత బకాయలు ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీ చేయాలి
### మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి



**తాండూరు మార్చి 1 (జనంసాక్షి):** వంద శాతం లక్ష్యంగా ఆస్తిపన్ను వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి ఆదేశించారు. శనివారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాత బకాయలు ఉన్నవారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలతో ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆస్తుపన్ను చెల్లించి ఇంటి యజమానులు మున్సిపాలిటీ అభివృద్ధికిసహకరించాలని ఆయన కోరారు. ఆస్తి పన్ను వసూలలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిచర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, జి.రాములు, బిల్ కలెక్టర్లు,వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు న్యాయం

- పేద ప్రజల కల సాకారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**బొంరాస్ పేట, మార్చి 1 (జనంసాక్షి):** రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇందిరామ్మ రాజ్యంలోనే న్యాయం జరుగుతుందని,ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేద ప్రజల కల సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏర్పుమళ్ళ,తుంకిమెట్ల తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకొని గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన లబ్ధిదారులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి,మల్లేష్,అంజిల్ రెడ్డి,సర్పంచ్ బందేయ్య, నరసింహనాయుడు,దేశ్యనాయక్, సంతోష్ నాయక్,భీమయ్య గౌడ్,మహేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు మీవి.... పరిష్కారం మా బాధ్యత

### వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి
### 24వ వార్డు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి



**తాండూరు (జనంసాక్షి):** సమస్యలు మీవి పరిష్కారం మా బాధ్యత అని 24వ వార్డు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 24వ వార్డులో చెత్తను తొలగించలేదని వార్డు ప్రజలు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సహాయం తో చెత్తను తొలగింపజేశారు.ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వార్డు సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.వార్డులో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. రానున్న వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని వార్డులో తిరుగుతూ ఇక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని సత్తులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు ఇందుకుగాను వార్డు ప్రజలు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అడిగిన వెంటనే సమస్యలు పరిష్కరించినందుకుగాను కౌన్సిలర్ కు వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సేవా భారతి రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ 10వ ఎడిషన్

**ఖైరతాబాద్, మార్చి 01 (జనంసాక్షి) :** నగరంలోని బస్తీల్లో నివసించే బాలికల సామాజిక, ఆర్థికాభివృద్ధిపై అవగాహన కల్పించడానికి సేవా భారతి తెలంగాణ తన ప్రతిష్టాత్మక వార్షిక ఈవెంట్ ః రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్ః 10వ ఎడిషన్‌ను ఘనంగా నిర్వ హించినట్లు సేవా భారతి తెలంగాణ జాయింట్ సెక్రటరీ జయప్రద దేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 5కె, 10కె, 21కె విభాగాలలో జరిగిన ఈ పరుగులో వేలాది మంది ఉత్సాహంగా పాల్గొన్నట్లు చెప్పారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, పాల్‌టెక్, గ్లోబల్ డేటా, ఇతర 75 కార్పొరేట్ భాగస్వాముల సహకారంతో ఈ రన్ జరిగిందని తెలిపారు. ఈ 10వ వార్షికోత్సవ పరు గును పలువురు ప్రముఖులు జెండా ఊపి ప్రారం భించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సేల్స్, మార్కెటింగ్ సీనియ ర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర రెడ్డి, భారత దిగ్గజ క్రికెటర్ మహిళా జాతీయ జట్టు మాజీ కెప్టెన్ మిథా లీ రాజ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన, గ్లోబల్ డేటా ఎండీ రాహుల్ భాటియా, పాల్‌టెక్ కో-ఫౌండర్ శాంతి పాల్ రెడ్డి, సేవా భారతి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సుమలత ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





## వైభవంగా బొడ్రాయి (నాభిశిల) ముగింపు వేడుకలు

- ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్యేత విఠల్ నాయక్

**తాండూరు మార్చి 1 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజక వర్గం యాలాల మండలం బానాపూర్ గ్రామంలో గత ఐదు రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్యేత విట్టల్ నాయక్ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు కనుల పండుగ జరుపుకున్నారు.ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్యేత విఠల్ నాయక్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని వెల్లడించారు. ఐదు రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానాపూర్ సర్పంచ్ నేనావత్ శంకర్ నాయక్, హనుమా నాయక్ , వార్డు మెంబర్లు రవి నాయక్, రమ్య నాయక్ అంజిలప్ప రవి పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో పైప్ లైన్ లీకేజీ - రాకపోకలకు ఇబ్బందులు

**ఉప్పల్ మార్చి (జనంసాక్షి):** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో కావేరి నగర్ కాలనీ సమీపంలో భూగర్భ పైప్ లైన్ లీకేజీ ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. పైప్ లైన్ దెబ్బతినడంతో నీరు రహదారిపైకి వచ్చి మట్టి చిత్తడిగా మారింది. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు జారి పడే అవకాశం ఉండటంతో నెమ్మదిగా ప్రయాణిస్తున్నారు. రహదారి కొన్ని చోట్ల కుంగినట్లు కనిపించడం వల్ల ట్రాఫిక్ కాస్త మందగిస్తోంది. స్థానికులు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరితగతిన లీకేజీని సరిచేసి, దెబ్బతిన్న రహదారిని పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపడితే రాకపోకలు సజావుగా సాగుతాయని స్థానికులు భావిస్తున్నారు.

## ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణం ముద్దు



**ఉప్పల్ మార్చి (జనంసాక్షి):** ఉప్పల్ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణం ముద్దు అనే నినాదంతో పర్యావరణ వేత్తలు, సామాజిక కార్యకర్తలు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్, నాచారం, హబ్సి గూడ, కీసర చెరువుల పరిసర ప్రాంతాల్లో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేస్తూ ప్రజలకు సందేశం అందించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని వారు సూచించారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని పిలుపునిచ్చారు .చెరువుల వద్ద ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు, వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహం అడ్డంకులు ఎదుర్కొంటుందని, దాని ప్రభావం వర్షాకాలంలో మరింతగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత, స్థానికులు శుభ్రతపై చైతన్యం కలిగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఉప్పల్ ప్రాంతాన్ని పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## వంగవీటి మోహన్ రంగా విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఈటల



**హయత్ నగర్, (జనంసాక్షి):** ఎల్‌బినగర్ నియోజకవర్గం వనస్థలి పురంలోని కాపు సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వంగవీటి రాధా కృష్ణ, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్‌బినగర్ శాస నసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లు పాల్గొని, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహన్ని ఆవిష్కరించి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు, పాల్గొన్నారు.

## తాండూరు అభివృద్ధికి రూ. 23.47 కోట్ల నిధులు మంజూరు

- 287 అభివృద్ధి పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చొరవతో నిధుల కేటాయింపు
- నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి
- టీపీసీసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు



**తాండూరు మార్చి 1 (జనంసాక్షి):** తాండూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ. 23 కోట్ల 47 లక్షల నిధులను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక కృషితో నియోజక వర్గంలోని తాండూరు, పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ మరియు కోటపల్లి మండలాల్లో మొత్తం 287 పనులను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ నిధులతో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలు పరిష్కారం కానున్నాయని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణం.పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్ల ఏర్పాటు.ధాన్యపు నిల్వ కేంద్రాలు, వర్క్ షెడ్ల నిర్మాణం.గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతుల కల్పన లాంటి, మంజూరైన పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని పురుషోత్తం రావు అధికారులను కోరారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, స్థానిక సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలని పిలుపునిచ్చారు. భారీగా నిధులు కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు మరియు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ఉప సంహరించుకోవాలి

- రాష్ట్రపతికి పోస్టుల ద్వారా లేఖలు పంపుదాం
- ఇండియా యూఎస్ వాణిజ్య ఒప్పందం పై సంతకాలు చేయవద్దు
- విత్తన బిల్లును విద్యుత్ బిల్లును ఉపసంహరించాలి
- నాలుగు లేబర్ కార్డులను, విబి.జి.రామ్.జి చట్టని రద్దు చేయాలి
- కనీసం మద్దతు ధరల చట్టం (సి2+50 శాతం) చేయాలి
- రైతుల రుణాలన్ని ఏకకాలంలో మాఫీ చేయాలి
- భూ సేకరణ చట్టం 2013ను పటిష్టంగా అమలు చేయాలి






**ధారూర్ మార్చి 01 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని భారత రాష్ట్రపతికి పోస్టుల ద్వారా లేఖలు పంపిస్తామని ఇండియా యూఎస్ వాణిజ్య ఒప్పందం పై సంతకాలు చేయవద్దని రైతులకు అందించే విత్తన బిల్లును విద్యుత్ బిల్లులను ఉపసంహరించుకోవాలని మార్చి 1నుండి 20 వరకు సంయుక్త కిషన్ మోర్చా రాష్ట్ర నాయకత్వశీ మండలం పరిధిలోని కేరెల్లి గ్రామంలో మద్దులపల్లి సుదర్శన్ అధ్యక్షతన సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ కే ఎమ్ రాష్ట్ర నాయకులు తీగల సాగర్.మండలి వెంకన్న ఆర్.వెంకట్ రాములు పశ్య పద్మ.నాగిరెడ్డి లు మాట్లాడుతూ... రైతులకు కార్మికులకు కూలీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు ను విబి.జి.రామ్ జి గా పేరు మార్చడం కాదు 100శాతం నిధులు కేటాయించి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రైతులు పండించిన పంటకు గిట్టుబడుతున్న కల్పించాలని అన్నారు.రైతులకు అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలి.ప్రపంచ బ్యాంకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసుకున్న ఒప్పందానికి భారతదేశం మద్దతు ఉపసంహరించుకోవాలని ఇతర దేశాల నుండి మన దేశానికి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై జిఎస్టి పన్నులు లేకుండా దిగుమతి సరి కాదు.లక్షల కోట్ల రూపాయలు అంబానీ.ఆదాని లకు మాఫీ చేయడం సరైంది కాదని కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులకు అన్ని రకాల సబ్సిడీలు అందించి రైతులకు యురియా అందుబాటులో ఉంచాలని అన్నారు.కిసాన్ యాప్ ను రద్దు చేసి రైతులు పండించిన పంటను మార్కెట్లో తీసుకెళ్లిన తర్వాత దళారుల నుండి రైతులను కాపాడాలని మార్కెట్ యార్డులలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు రెస్ట్ రూమ్ లు మంచినీటి సౌకర్యం. మరుగుదొడ్లు.అలాగే రైతులకు భోజన సౌకర్యం కల్పించాలని రైతన్నలను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ పార్లమెంటులో రైతులకు కూలీలకు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీవో లను రద్దు చేస్తూ తీర్మానాలు చేసి దేశాన్ని రక్షించాలి లేనిచో రాబోయే కాలంలో రైతులను కూలీలను ఉపాధి కూలీలను కార్మికులను సమీకరించి అసెంబ్లీ పార్లమెంటు సమావేశాలను అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్.జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్.ఎస్ కే యం జిల్లా కన్వీనర్ గీత మహేందర్.సురేష్.సతీష్ కుమార్.పెంటా రెడ్డి. నాగిరెడ్డి. పెంటయ్య.రాజు.మల్లయ్య. శ్రీనివాస్. నర్సింలు.కిష్టయ్య.రంగయ్య.యాదయ్య.సత్యనారాయణ.వెంకటయ్య.మొగులయ్య.పెంటయ్య.అన్నమయ పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుద్దాం

**బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ**



**నిజాంపేట్ మార్చి 1 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 295 డివిజన్ లో సింధు పార్సల్ సర్వీస్ వారి ఆధ్వర్యం లో డాఎం నిఖిల్ నూతక్కి మెమోరియల్ ట్రస్ట్ వారు కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య రక్త దాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ హాజరై య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ఒక కీలకమైన ప్రాణాలను కాపాడే సంఘీభావ చర్య ఇది కేవలం పది నిమిషాల్లోనే మూడు ప్రాణాలను కాపాడుతుంది. సరళమైన సురక్షితమైన ఉచిత సంజ్ఞగా, రక్తదానం అవసరంలో ఉన్న రోగులకు కీలకమైన ఆశను అందిస్తుందని ప్రమాదాలు శాస్త్ర చికిత్సలు దీర్ఘకాలిక పరిస్థితులకు స్థిరమైన సరఫరాను నిర్ధారణ చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, పల్పనూరి విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు పల్పనూరి పద్మారెడ్డి, చింతా వెంకటేష్, భూపాల్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్‌కు ఎంపికైన దినేష్

- మలేషియాలో జరిగే టెస్ట్ సిరీస్ లో పాల్గొంటున్న దినేష్
- అభినందించిన హెచ్ జిపిఎం కళాశాల యాజమాన్యం, విద్యార్థులు



**శామీర్‌పేట, (జనంసాక్షి):** బీపీడీ విద్యార్థి జి.దినేష్ కుమా ర్ అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్ కు ఎంపిక య్యాడు. శామీర్‌పేటలోని హాజీ గౌస్ పీరాన్ మెమోరి యల్ కాలేజీలో బీపీడీ మొదటి సంవత్సరం జి.దినేష్ కుమార్, ఈ నెల 1 నుండి 4 వరకు మలేసి యాలో జరుగుతున్న అంతర్జాతీయ బాల్ బ్యాడ్మిండ్ క్రీడా పోటీల కు ఇండియా తరుపున పాల్గొంటున్నారు. నగరంలోని కూకట్పల్లి హనుమాన్ నగర్‌కు చెందిన జి.దినేష్ కుమార్ ను తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఎంపిక చేసి మలేషి యా కు పంపించారు. మలేషియా కోలాలంపూర్‌లో జరిగే అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్ లో దినేష్ తన ప్రతిభను చాటి విజయంతో తిరిగి రావాలని కళాశాల యజమాన్యం ఆకాంక్షించారు. ఈ సందర్బంగా కళాశాల చైర్మన్ శర్ఫుద్దీన్, సెక్రటరీ వసీం అబ్రార్, ప్రిన్సిపల్ బలుగూరి గోపి,రవి కుమార్, సంతోష్ పిరాన్, విద్యార్థులు దినేష్‌ను అభినందించారు.

## కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన యువనాయకులు**



**వికారాబాద్ మార్చి 1, (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం నాడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాన్ రెడ్డి, యువ నాయకులు సంతోష్ కొఠారి, గిరీష్ కొఠారి, నరసింహ తదితరులు.

## బోయిన్పల్లి మార్కట్ రోడ్‌లో గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** మరోసారి తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు సమాజ సేవలో మేము సైతం అంటూ తమ సిబ్బందితో కలిసి రోడ్డు పై ఏర్పడ్డ గుంతలను పూడ్చి వాహనదారుల నుండి ప్రశంసలు ప్రశంసలు అందుకున్నారు. స్టేషన్ నుండి బోయిన్పల్లి మార్కట రోడ్ వరకు ఉన్న రహదారి భాగంలో అనేక గుంతలు ఏర్పడి రహదారి వినియో గదారులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తూ ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం జరుగుతుంది. ఇది గమ నించిన ట్రాఫిక్ పోలీసులు ఏసీపీ జి.శంకర్ రాజు అధ్వర్యంలో తమ స్వంత ఖర్చుతో పనులను చేపట్టి గుంతలను పూడ్చి ఆదివారం పనులను పూర్తి చేశారు. ప్రయాణికులకు ఇబ్బందిని తొలగించి మానవత్వాన్ని చాటారు. ఈ నేపథ్యంలో పలువురు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసల వర్షం కురిపించారు. సంబంధిత శాఖలు మరియు కంటోన్మెంట్ బోర్డుకు పలుమార్లు ఫిర్యా దులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెప్తున్నారు. ఈ చర్యతో వాహనదారులు , స్థానికులకు ఉపశమనం లభించిందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ నిరంతరాయంగా సాగేందుకు సంబంధిత అధికారులు తక్షణమే శాశ్వత చర్యలు తీసుకోవాలని శంకర్ రాజు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల ఆశీస్సులు, అభిమానాలే నిజమైన బలం

**నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, మార్చి 01 (జనంసాక్షి):**హయత్ నగర్ డివిజన్‌లోని ఆంధ్ర బ్యాంక్ ఎంక్లవ్ ఫేస్-1 కాలనీవాసులు హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గజమాల, శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల వంటి అనేక అభివృద్ధి పనులు ఆయన హయాం లోనే పూర్తయ్యాయని వారు తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అందుబాటులో ఉండే నాయకుడు కళ్లెం నవజీవన్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, ప్రేమాభిమానాలే తనకు నిజమైన బలం అని అన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ఎప్పుడూ కృషి చేస్తానని, ప్రజలకు అవసరమైన ప్రతి సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర బ్యాంక్ ఎంక్లేవ్ ఫేస్ -1 కాలనీ అధ్యక్షులు నగేష్ , సంక్షేమ సంఘం సభ్యులు వెంకటేష్, రాజు, రవి, నర్సింగ్ రావు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మేదో మిత్ర గణిత పరీక్షలో

**ప్రతిభ కనబరిచిన నవీన ఆదర్శ స్కూల్ విద్యార్థులు**

కొడంగల్ ,మార్చి01 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర స్థాయి మేదో మిత్ర గణిత పరీక్షలో ప్రతిభ కనబరిచిన నవీన ఆదర్శ స్కూల్ విద్యార్థులు.. రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించిన పవన్ కుమార్. ఒకటో తరగతి , రాష్ట్రస్థాయి ఐదో ర్యాంకు సాధించిన బి రోహిత్ కుమార్ . ఆరో తరగతి , డిస్టిక్ ఐదు ర్యాంకు సాధించిన ఆదిత్య చారి, ఒకటో తరగతి డిస్టిక్ థర్డ్ ర్యాంకు సాధించిన దివ్యశ్రీ ఐదో తరగతి, డిస్టిక్ నాలుగో ర్యాంకు సాధించిన హారిక ఐదో తరగతి.. వీరందరికీ ఈ రోజు హైదరాబాదులోని కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆడిటోరియంలో పట్నా హై కోర్ట్ మాజీ జస్టిస్ ఎల్ . నరసింహారెడ్డిగారు, కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ ఫౌండర్ నితిన్ సహస్ర గారు,. మేధో మిత్ర ఆర్గనైజేషన్ డైరెక్టర్లు మెమెం టోస్, మెడల్స్, సర్టిఫికెట్లు, నగదు బహుమతి వెయ్యి రూపాయలు అందజేశారు. అభినందించారు .అలాగే నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..






## లక్ష్మపూర్ రాములగుట్ట అధ్యక్షులుగా చిత్తయ్య గౌడ్

**శామీర్ పేట, (జనంసాక్షి):** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మా పూర్ పరిధిలోని రాములగుట్ట ప్రాంగణంలో ఆదివారం రాముల గుట్ట కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శ్రీరాములగుట్ట ప్రస్తుత కమిటీ పదవికాలం ముగియడంతో ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా 25వేలు డిపాజిట్ చెల్లించి ఆరుగురు పోటీపడగా డ్రా పద్దతిలో ఎన్నిక నిర్వ హించారు. కౌన్సిలర్ భర్త చిన్నలచ్చ శ్రీనివాస్ చేత డ్రా తీయించగా డ్రాలో చిత్తయ్య గౌడ్ పేరు రావడంతో అయనను అధ్యక్షునిగా ప్రకటించారు. అనంతరం మిగతా పదవులకు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా మాడబోయిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సింగం పవన్ కుమార్, కోశాధి కారిగా లగిశెట్టి అరుణ్, సంయుక్త కార్యదర్శిగా తోట ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా తమ్మలి నాగరాజు పంతులు వ్యవహారించారు. నూతనంగా ఎన్నికైన కమిటీని గ్రామ పెద్దలు, యువకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి సింగం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగ రాజు, మాజీ ఉపసర్పంచులు కటికెల వైద్య నాథ్, మాడబోయిన రామకృష్ణ , పెద్దలు సింగం జైహింద్,బండి జగన్నాథం, క్యాతం మధుక్రిష్ణ, కిసరి నర్సిములు, కటికెల వెంకటస్వామి, యువ నాయకులు బండి రవీందర్, శంకర్, బాలేష్, గోపి, సాయిశ్రీనివాస చారి, శ్రీశైలం,కరుణాకర్, వంశీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పజలకు పారదర్శక సేవల కోసమే సొంత భవనాలు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మార్చి1 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు మరింత సౌకర్యవంతంగా, పారదర్శ కంగా అందించేందుకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు మారుస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు రాజేంద్రనగర్ నార్సింగి గండిపేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నూతన ప్రాంగణాల్లో ప్రారంభించారు. రాజేంద్రనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇకపై స్థానిక మహిళా సమైక్య భవనంలో సేవలందించనుంది. నార్సింగి, గండిపేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయం బండ్లగూడ జాగీర్, హిమాయత్ సాగర్‌లోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అద్దె భవనాలకు చెల్లించే భారీ వ్యయాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు విశాలమైన వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ వంటి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వ సొంత భవనాల్లోనే కార్యాలయాలు నిర్వహించడం వల్ల జవాబుదారీతనం పెరిగి, సేవలు వేగవంతంగా పారదర్శకంగా అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రర్లు కె. ఆంజనేయులు, అరవింద్ బాబు, గుడిమల్కాపూర్ నార్సింగ్ ఏఎంసీ చైర్మన్ లో తలారి మల్లేష్ ముదిరాజ్, కోట వేణు గౌడ్, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, నేతలు గోకరి సురేష్ గౌడ్, అశోక్ యాదవ్, రాందాస్ ముదిరాజ్, సాగర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, సామా ఇంద్రపాల్ రెడ్డి, పలుకు చెరువు మహేష్ పాల్గొన్నారు.